క్లుప్తంగా

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు జ్యోత్స్న



ట్రోఫీ అందుకుంటున్న జ్యోత్స్న

పాకాల: తలారిపల్లికి చెందిన జ్యోత్స్న తిరుపతిలో జరిగిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో అండర్–19 ఉమెన్ సింగిల్స్ విభాగంలో విజయం సాధించారు. రాష్ట్రస్థాయిలో సెప్టెంబర్ నెలలో జరగబోయే పోటీలకు ఎంపికైన జ్యోత్స్నను కోచ్ బాలగంగాధర్ అభినందించారు. పాకాల మండలం తలారిపల్లికు చెందిన జ్యోత్స్న తల్లిదండ్రులు పార్వతి, వెంకటాద్రి సంతోషాన్ని వ్యక్తపరిచారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటడానికి ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తామన్నారు.

బాలాజీ అనుగ్రహ సేవా ట్రస్ట్ వార్షిక వేడుకలు



దుస్తులు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ అధ్యక్షురాలు ముబారక్ భాను

తిరుపతి కల్చరల్: భవానినగర్‌లోని బాలాజీ అనుగ్రహ సేవా ట్రస్ట్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎస్‌ఎం.ముబారక్ భాను, ట్రస్టీ ఎస్‌ఎం రెహమాన్, మేనేజర్ ఎస్.మహమ్మద్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వార్షిక వేడుకలను పురస్కరించుకొని మహిళలకు ఉచితంగా చీరలు, అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



విరాళం అందజేస్తున్న భక్తులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి విశాఖపట్టణానికి చెందిన పోతురాజు కుటుంబ సభ్యులు రూ.లక్ష విరాళం అందజేశారు. గురువారం ఆలయానికి విచ్చేసిన వారు ఆలయ అధికారులను కలిసి విరాళం అందజేశారు. అధికారులు వారికి కృతజ్ఞతలు తెలిపి, శ్రీస్వామి,అమ్మవార్ల ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో వేదపండితులు ఆశీర్వదించారు. ఏఈవో సతీష్‌మాలిక్, పీఆర్వో నాగభూషణంనాయక్ రవి తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో ఎమ్మెల్యే సమావేశం

చంద్రగిరి: మండలం వ్యాప్తంగా దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిలు, కాలువల పూర్తి నివేదిక సిద్ధం చేసి వ్యయాన్ని అంచనా వేస్తే అభివృద్ధికి పునాదులు వేస్తామని ఎమ్మెల్యే పులివర్తి నాని మండల పరిషత్, రెవెన్యూ, ఆర్ అండ్‌బీ అధికారులకు దిశానిర్దేశం చేశారు. గురువారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మూడు శాఖల అధికారులతో ఎమ్మెల్యే పులివర్తి నాని సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నుంచి శ్రీనివాసమంగాపురం వరకు ఉన్న రోడ్డు అధ్వానంగా ఉందని యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్లేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

పానగల్ గంగ జాతరకు ఏర్పాట్లు

శ్రీకాళహస్తి: పట్టణంలోని పానగల్‌లో వెలసిన గంగమ్మ జాతరకు ఏర్పాట్లు మొదలయ్యాయి. ఈనెల 18, 19 తేదీల్లో జాతర జరుగనున్న నేపథ్యంలో ఆల యం వద్ద చలువ పందిళ్లు వంటి ఏర్పాట్లు పనులు చేస్తున్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ జాతరను పురస్కరించుకుని అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేస్తామన్నారు.


గౌరవ వేతనం చెల్లించాలని వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బంది

నగరి: ఎన్నికల విధుల్లో పాల్గొన్న తమకు గౌరవ వేతనం చెల్లించాలని నియోజకవర్గ సెక్టార్లు, రూట్ ఆఫీసర్లు, ఎఫ్‌ఎస్‌టీ టీమ్ మెంబర్లు కోరారు. వారు గురువారం ఎన్నికల అధికారి, తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు రావలసిన వేతనం, టీఏ, డీఏలు చెల్లించాలని కోరారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ జిల్లా అధికారులతో చర్చించి రూ.10 వేలు చెల్లిస్తామని తెలిపారు. దీనిపై ఎన్నికలకు పనిచేసిన సిబ్బంది మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో ఒక్కొక్కరికి రూ.20 వేలు ఇస్తున్నారని, ఆ మేరకు తమకూ చెల్లించి న్యాయం చేయాలని కోరారు.

విత్తన శుద్ధి.. దిగుబడి వృద్ధి



భాకరాపేట: విత్తన శుద్ధి చేయడంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాన్ని పొందవచ్చునని చిన్నగొట్టిగల్లు మండల వ్యవసాయాధికారి ధన లక్ష్మీ పేర్కొన్నారు. వ్యవసాయంలో ఉత్పాదక వ్యయం అధికం కావడం అందరికీ విదితమే... ఇటువంటి పరిస్థితుల్లో పంట సాగులో వివిధ మెళకువలను పాటించి ఉత్పాదక వ్యయం తగ్గించాలి. మన రైతులు పంట ఖర్చులో సుమారు 20 నుంచి 30 శాతం సస్య రక్షణపై ఖర్చు చేస్తుంటారు. పైరు మీద రసాయన మందులు పిచికారీ చేయడం కంటే విత్తన శుద్ధి చేయడం చాలా సులభం.

ఉదాహరణకు: ఒక ఎకరాకు సరిపడా వరి నారు పెంచేందుకు విత్తన శుద్ధికి 30 గ్రాములు కార్బండిజమ్ మందు అవసరం. అదే పైరుపై పిచికారీకి 200 గ్రాముల మందు అవసరమవుతుంది. రైతులు విత్తనాన్ని ఎక్కడెక్కడ నుంచో సేకరిస్తుంటారు. ఈ విత్తనాలు ద్వారా శిలీంద్రం, బ్యాక్టీరియా, సూక్ష్మజీవులు, పురుగులు పంట మొలకెత్తినపుడు ఆశించి నష్టం కలిగిస్తాయి. అంతే కాకుండా విత్తనం ద్వారా వ్యాప్తి చెంది తెగుళ్ల, మొలక శాతం తగ్గి, శిలీంద్రాల వల్ల కుళ్లిపోవచ్చును. విత్తన శుద్ధి చేయడంతో ఆరోగ్యకరమైన నారు/పంట వస్తుంది. ఈ విత్తన శుద్ధితో కొన్ని రోజుల వరకు పురుగులు, రోగాలతో నష్టం జరగదు. పైరుపై మందుల పిచికారీ ఆవశ్యకత కొంత మేర తగ్గడమే కాకుండా మందుల అవశే



- వేరుశనగ: వేరుశనగ కిలో విత్తనానికి ఒక గ్రాము మాంకోజెబ్ లేక ఒక గ్రాము కార్బండిజం లేక 10 గ్రాముల ట్రైకోడెర్మా విరిడితో విత్తన శుద్ధి చేసుకోవడంతో కాండం కుళ్లు తెగులు, కుళ్లు తెగులు నివారించవచ్చు. వేరు పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో రక్షణకు ప్రతి కిలో గ్రాము విత్తనానికి 6.5 మిలీ క్లోరోపైరిఫాస్ లేదా 2 మి.లీ ఇమిడాక్లోప్రిడ్(17.5ఎస్ఎల్) కలిపి విత్తన శుద్ధి చేయాలి. కొత్త గా వేరుశనగ సాగు చేస్తున్న ప్రాంతాల్లో విత్తన శుద్ధి తర్వాత విత్తడానికి ముందు రైజోబియం కల్చర్ పట్టించాలి.



- మొక్క జొన్న: కిలో విత్తనానికి 3 గ్రాముల థైరామ్ లేదా కాప్టాన్ లేదా మాంకోజెబ్ మందును కలిపి 12 గంటల తర్వాత విత్తుకోవాలి. దీని వల్ల కాండం మసి కుళ్లు, ఆకు ముడత తెగులు(కమ్మరోగం)ని నివారించవచ్చు.

షాలు, పర్యావరణ కాలుష్యం కూడా తగ్గుతాయి.

- వరి: ఒక కిలో విత్తనానికి రెండున్నర గ్రాము కార్బండజిమ్ లేదా మాంకోజెబ్ ఒక గ్రాము పొడి మందు ఒక కిలో విత్తనాన్ని ఒక లీటరు నీటిలో 24 గంటలు నానబెట్టి మడికట్టి నారు పోయాలి. ఈ విధంగా విత్తనశుద్ధి చేయడంతోవరిలో అగ్గి తెగులు, వరిలో పొడ తెగులు, పొట్ట కుళ్లు తెగులు నివారించవచ్చు.
- నారు తీయడానికి 7 రోజుల ముందు ప్రతి ఐదు సెంట్లు నారు మడికి ఒక కిలో కార్బోఫ్యూరాన్ గుళికలు తక్కువ నీటిలో వేసుకోవాలి.
- 200లీటర్ల నీటిలో 200మిలీ క్లోరిపైరిఫాస్, 2 కిలోల యూరియా కలిపి అందులో నారు కట్టలను ఉంచి 3 గంటల తర్వాత నాటుకోవాలి.
- 200 లీటర్ల నీటిలో500 మిలీ క్లోరిపైరిఫాస్ కలిపి అందులో నారు కట్టలను ముంచి నాటుకోవాలి.

ఈ విధంగా చేయడంతో తొలి దశలోనే పురుగులను నివారించడమే కాకుండా పంట నాటిన తర్వాత 20 నుంచి 25 రోజుల వరకు పంటకు పురుగుల బారి నుండి రక్షణ అభిస్తుంది.

- చెరకు: మూడుకళ్లు, రెండు కళ్లు ముచ్చెలను 300 లీటర్ల నీటితో 150 గ్రాముల కార్బండిజమ్, 600 మి.లీ మలాథియాన్ కలిపిన ద్రావణంలో 15 నిమిషాలు ముంచి నాటినట్లయితే అనాసకుళ్లు, పొలుసు పురుగును అరికట్టవచ్చును.
- మూడు కళ్ల ముచ్చెలను వేడి నీటిలో (52 సెల్సియస్ వద్ద 30 నిమిషాలు) విత్తన శుద్ధి చేసి నాటితే కాటుక, గడ్డిదుబ్బు, ఆకుమాడు తెగుళ్లను అరికట్టవచ్చును.
- ఆముదం: ఎండు తెగులు, వడల తెగులు నివారణకు 3 గ్రాముల కాప్టాన్ లేదా థీరామ్ లేదా మాంకోజెబ్ లేదా ఒక గ్రాము కార్బండిజమ్ మందు ఒక కిలో విత్తనానికి పట్టించి విత్తుకోవాలి.
- నువ్వులు: కిలో విత్తనానికి 3 గ్రాముల థైరామ్ లేదా కాప్టాన్ కలిపి విత్తన శుద్ధి చేయడంతో ఆకు వేరు కుళ్లు, మచ్చ తెగులు నివారించవచ్చు.
- కంది: కిలో విత్తనానికి 8 గ్రాముల ట్రైకోడెర్మ విరిడి మందుతో విత్తన శుద్ధి చేసుకుని ఎండు తెగులు నివారించవచ్చు.
- పెసర, మినుములు: కిలో విత్తనానికి 30



- ప్రొద్దు తిరుగుడు పంట: కిలో విత్తనానికి 3 గ్రాముల థైరామ్ లేదా కాప్టాన్ కలిపి విత్తన శుద్ధి చేయడంతో ఆకు మచ్చు తెగులు నివారించవచ్చును.
- బూజు తెగులు నివారణకు గాను 6 గ్రాముల మెటలాక్సిల్ మందుతో విత్తన శుద్ధి చేయాలి.
- నేక్రోసిస్ వ్యాపింప చేసే కీటకాల నివారణకు కిలో విత్తనానికి 5గ్రాముల ఇమిడాక్లోప్రిడ్ కలిపి విత్తనశుద్ధి చేయాలి.

విత్తన శుద్ధి చేసేటప్పుడు జాగ్రత్తలు

- సూచించిన మందుతోనే విత్తన శుద్ధి చేయాలి
- మోతాదుకు మించి మందును వాడకూడదు
- విత్తన శుద్ధి చేసేటప్పుడు విత్తనంపై పొర ఊడి పోకుండా జాగ్రత్త పాటించాలి
- వేరుశనగ, పప్పు ధాన్యాలు విత్తనాన్ని ముందు గా విత్తన శుద్ధి చేసి తర్వాత రైజోబియం కల్చర్ పట్టించాలి
- విత్తన శుద్ధికి ఉపయోగించే రసాయనాలు అపాయకరమైనవి, జాగ్రత్తగా ఉండాలి
- విత్తన శుద్ధి చేసిన విత్తనాలను తినడానికి, పశువుల దాణాకు వినియోగించరాదు



- టమాట: విత్తనానికి 3 గ్రాముల థైరామ్ లేదా కామెటలాక్సీల్‌తో విత్తన శుద్ధి చేసుకున్న తర్వాత రెండు గంటలకు 8 గ్రాముల ట్రైకోడెర్మ విరిడి మందుతో విత్తన శుద్ధి చేయాలి.

గ్రాముల కార్బోసాల్ఫాన్ మందుతో విత్తనశుద్ధి చేసుకుని విత్తుకుంటే తొలి దశలలో రసం పీల్చు పురుగు నివారించవచ్చు. లేదా కిలో విత్తనానికి 3 గ్రాముల థైరామ్ లేదా కాప్టాన్ కలిపి విత్తన శుద్ధి చేయడంతో తొలి దశల్లోని తెగుళ్ల నివారించవచ్చు.

- మిరప: వైరస్ తెగులు ఉధృతంగా ఉన్న ప్రాంతాల్లో ట్రైసోడియం ఆర్థో ఫాస్ఫేట్ 150 గ్రాములు ఒక లీటరు నీటిలో కరిగించి అందులో కిలో విత్తనం పోసి 20 నిమిషాలు నానబెట్టాలి. తరువాత విత్తనాన్ని రెండు సార్లు మంచి నీటిలో కడిగి నీడలో ఆరబెట్టాలి. 8 గ్రాములు ఇమిడాక్లోప్రిడ్, 3 గ్రాముల కాప్టాన్ లేదా మాంకోజెబ్ కలిపి విత్తన శుద్ధి చేస్తే రసం పీల్చు, బూజు తెగులును నివారించవచ్చు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

రామచంద్రాపురం: ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన శుక్రవారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ప్రత్యూష తెలిపారు. గురువారం కార్యాలయ ఆవరణలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయశాఖ, పశు సంవర్ధక శాఖ, ప్రాథమిక విద్య, గ్రామీణ తాగునీటి సరఫరా, పారిశుధ్య విభాగం, వెలుగు, రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ, గృహ నిర్మాణ శాఖ, వైద్య, ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, విద్యుత్, సెరికల్చర్, ఉద్యానవన, ఎక్సైజ్, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా శాఖ, గ్రామ పంచాయతీల పరిపాలన, రహదారులు, భవనాలు, చిన్న నీటిపారుదల, శాంతి భద్రతలు, అటవీశాఖల అభివృద్ధిపై సమీక్ష చేయనున్నట్లు చెప్పారు. సంబంధిత శాఖల్లోని అధికారులు పూర్తి నివేదికలతో సమావేశానికి హాజరుకావాలన్నారు.

ఏపీ హంస కార్యవర్గం ఏకగ్రీవం

శ్రీకాళహస్తి: ఏపీ హంస(ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేషన్ సర్వీసెస్ అసోసియేషన్ శ్రీకాళహస్తి తాలూకా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపికైంది. చిత్తూరుజిల్లా అధ్యక్షుడు రాజా ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిలో గురువారం సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తాలుకా అధ్యక్షుడిగా నాగరాజు(చీఫ్ ఫార్మసీ ఆఫీసర్, శ్రీకాళహస్తి), ఉపాధ్యక్షులుగా జయలక్ష్మి(కేవీపురం పీహెచ్‌సీ), బీకే విజయకుమారి(శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రి), గంగమ్మ(ఏర్పేడు), సుభాషిణి(ఎంపేడు, కార్యదర్శిగా గౌరి(కాసరం), కోశాధికారిగా ముఖేష్‌నాథ్(కోవనూరు), ప్రచార కార్యదర్శిగా లీలాప్రసాద్(శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రి), మహిళా కార్యదర్శిగా లత(బీఎస్‌కండ్రిగ)ను ఎంపికయ్యారు. అలాగే జాయింట్ సెక్రటరీలు, కార్యనిర్వాహక కార్యదర్శి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌ను ఎన్నుకున్నారు.

పాఠశాలలు పునఃప్రారంభం

- ప్రత్యేక పూజలు నిర్వహించిన విద్యార్థులు



సరస్వతి దేవికి పూజలు



బ్లూమింగ్ బర్డ్స్‌లో ప్రత్యేక పూజలు

చంద్రగిరి: వేసవి సెలవులు ముగిసిన నేపథ్యంలో మండల వ్యాప్తంగా గురువారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఆర్ఎఫ్ రోడ్డులోని బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా పుట్టాలమ్మ ఆలయ ప్రధాన అర్చకుడు శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో కలశ స్థాపన, గణపతి పూజ, నవగ్రహ ఆరాధన నిర్వహించారు.

అనంతరం విద్యార్థుల శ్రేయస్సు కోసం సరస్వతి సహిత శ్రీలక్ష్మీ గణపతి హోమం నిర్వహించి, పూర్ణాహుతితో ముగించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ హితేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది వేసవి సెలవులు ముగిసిన అనంతరం విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠశాలలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. ఎటువంటి విఘ్నాలకు తావులేకుండా విద్యా సంవత్సరం పరిపూర్ణం కావాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. పెద్ద ఎత్తున విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వేణుగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం

పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రకృతి ప్రేమికులు పర్యావరణాన్ని కాపాడుకుందామని ఎంఈఓ లలితకుమారి అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఎంఆర్‌సీ కార్యాలయ ఆవరణలో విద్యార్థులతో కలసి ఆమె మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వారం రోజులపాటు పర్యావరణ దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యాతాయుతంగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ–2 భాస్కర్ బాబు, హెచ్‌ఎం శారద, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



ఎంఆర్‌సీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎంఈఓ లలితకుమారి

వైభవంగా ద్రౌపదీదేవి ఊరేగింపు

ఏర్పేడు: మండలంలోని పాతవీరాపురం శ్రీద్రౌపదీ సమేత ధర్మరాజులస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి,అమ్మవార్ల ఊరేగింపు వైభవంగా జరిగింది. ఉదయాన్నే స్వామి,అమ్మవార్ల విగ్రహాలకు వివిధ రకాల అభిషేకాలతో పూజలు నిర్వహించారు. సాయంత్రం భాగవతారిణి రెడ్డెమ్మ అరణ్యపర్వం హరికథా గానం చేశారు. రాత్రి అర్జునుడి తీర్థయాత్ర వీధి నాటక ప్రదర్శన అలరించింది. మధ్యాహ్నం అన్నదానం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శ్రీస్వామి,అమ్మవార్లను దర్శించుకున్నారు. పూజారి రవి తీర్థప్రసాదాలు అందజేశారు. సర్పంచ్ మంజుల, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మునిరంగారెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మునిరత్నంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ద్రౌపదీదేవి ఊరేగింపు

నేడు అర్జున తపస్మాన్

బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం అర్జున తపస్సుమాను కార్యక్రమం జరుగుతుందని ఆలయ చైర్మెన్ మాధవరెడ్డి తెలిపారు.

● టెన్ కాయ



తిరుపతి నగరంలోని గ్రూప్ థియేటర్ ఎదుట ఒక చిరు వ్యాపారి 10 రూపాయలకే కొబ్బరినీళ్ల కాయలు అమ్ముతున్నాడు. చూసిన వారంతా టెన్ కాయ అంటున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

బడిఈడు పిల్లలు బడిలోనే..



ఏర్పేడు : చిందేపల్లె ఎస్టీ కాలనీలో మాట్లాడుతున్న శ్రీధర్

ఏర్పేడు: బడిఈడు పిల్లలను బడిలో చేర్చాలని ఏఎల్ఎస్ కో–ఆర్డినేటర్ శ్రీధర్ అన్నారు. గురువారం మండలంలోని రాజులపాలెం, కుమ్మరిమిట్ట, నచ్చనేరి, చిందేపల్లి ఎస్టీ కాలనీల్లో ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో బడిఈడు పిల్లల గుర్తింపు కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల పునఃప్రారంభంకావడంతో చిందేపల్లి, రాజులపాలెం పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువగా ఎస్టీ కాలనీల్లో పిల్లలు చదువుకు దూరంగా ఉన్నట్లు వివరించారు. విద్య ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు వివరించారు. సంస్థ మండల కన్వీనర్ శిరీష పాల్గొన్నారు.

పరమేశ్వరమంగళంలో నీరు స్వచ్ఛమైనదే..

పుత్తూరు: మండలంలోని పరమేశ్వరమంగళంలో పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌లోని నీరు స్వచ్ఛమైనదేనని సెక్రటరీ ఉషారాణి స్పష్టం చేశారు. ఆమె గురువారం మీడియాతో మాట్లాడుతూ ఇటీవల నందిమంగళంలో అతిసారం ప్రబలిందని తెలిపారు. ఈ నేపథ్యంలో పరమేశ్వరమంగళంలోని ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌లోని నీరు కూడా పరిశుభ్రంగా లేదంటూ కొందరు దుష్ప్రచారం చేశారని తెలిపారు. దీనిపై తాము ఇక్కడి నీటి శాంపిల్స్‌ను 11న నగరిలో ఉన్న ప్రభుత్వ వాటర్ క్వాలిటీ మానిటరింగ్ లేబొరేటరీలో పరీక్ష చేయించినట్లు పేర్కొన్నారు. ఫలితాల్లో నీరు స్వచ్ఛమైనదేనని వచ్చినట్లు వివరించారు. ఈ మేరకు వారు ఇచ్చిన సర్టిఫికెట్‌ను వాటర్ ప్లాంట్‌లో ఉంచినట్లు తెలిపారు. గ్రామస్తులు ఎలాంటి అనుమానాలకు పోకుండా మంచినీటిని వినియోగించుకోవాలని కోరారు.

నిర్లక్ష్యం నీడన.. తొలిరోజు



ఎన్నికలు ముగిసినా తొలగని పోస్టర్లు

వేసవి సెలవులు ముగిశాయి.. బడి గంటలు మోగాయి. అయినా ఉపాధ్యాయులు మాత్రం ఇంకా నిద్ర లేవలేదు. ఎంతో ఉత్సాహంగా విద్యార్థులు పాఠశాలలకు వస్తే కనీసం గదులు తెరవకపోవడంతో నిరుత్సాహంతో చాలా సేపు వరండాలోనే కూర్చోవాల్సి వచ్చింది. కనీసం సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పాఠశాల గోడలకు అంటించిన పోస్టర్లను కూడా తొలగించకపోవడం ఉపాధ్యాయుల నిర్లక్ష్యానికి నిదర్శనం. నిర్లక్ష్యం నీడలో తిరుపతి నగరంలోని ఎంజీఎం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇలా తొలిరోజు విద్యాభ్యాసం ముగించారు.



గదుల తలుపులకు తాళాలు వేసి ఉండడంతో వరండాలో కూర్చున్న విద్యార్థులు



తిరుపతి ఎంజీఎం పాఠశాలలోని తరగతి గదుల్లో బెంచీలు లేకపోవడంతో నేలపై కూర్చునన విద్యార్థులు

మహా మునీశ్వరునికి నూతన ఆలయం



నూతనంగా నిర్మించిన మహామునీశ్వర ఆలయం

- దాతల సహకారంతో ఆలయ నిర్మాణం
- నేటి నుంచి కుంభాభిషేక ఉత్సవాలు

నగరి: మున్సిపల్ పరిధి కొళిమిట్ట సమీపం వేల్‌నగర్‌లోని మహామునీశ్వర స్వామికి నూతన ఆలయం నిర్మించారు. దాతల సహకారంతో ఈ ఆలయం నిర్మితమైంది. గతంలో చెట్టు వద్ద ఉన్న శిలలకు భక్తులు పూజలు చేసి మొక్కులు తీర్చుకునేవారు. ఆలయం వద్ద ఎలాంటి వసతులు ఉండేవి కాదు. ఈ క్రమంలో స్థానికులు నూతన ఆలయ నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. దాతల సహకారంతో ప్రధాన ఆలయం, ఆలయ గోపురం, భక్తులు కూర్చోవడానికి మండపం, ఆకర్షించే భారీ మునేశ్వర స్వామి ప్రతిమలు, గర్భాలయ గోపురంపై ధర్మముని, తవముని, నాదముని, శివముని, మహాముని, వాల్‌ముని, జడాముని మునీశ్వరుల ప్రతిమలు ఏర్పాటుచేశారు.

నేటి నుంచి కుంభాభిషేక వేడుకలు

ఆలయ కుంభాభిషేక వేడుకలు శుక్రవారం మొదలై మూడు రోజులు నిర్వహించనున్నారు. విఘ్నేశ్వర అనుజ్ఞతో ప్రారంభమయ్యే ఈ పూజలు ఆదివారం జరిగే మహాకుంభాభిషేకం, మహాభిషేకంతో ముగుస్తాయి. ఆ రోజు నుంచి గర్భాలయంలోని మహామునీశ్వరున్ని భక్తులు దర్శించుకోనున్నారు.



ఆలయంలో నిర్మించిన భారీ మునీశ్వర ప్రతిమ



ఆలయంలో నిర్మించిన అశ్వ ప్రతిమ